రైలు ఢీకొని ఒకరి మృతి

కాగజ్‌నగర్ రూరల్, ఫిబ్రవరి 10 : కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్‌లో సోమవారం రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందినట్లు రైల్వే అధికారులు తెలిపారు. మృతుడు లైట్ గ్రీన్ కలర్ టీ షర్ట్, బ్లాక్ ప్యాంట్ ధరించి ఉన్నాడని పేర్కొన్నారు. మృతదేహాన్ని ప్రభుత్వ దవాఖానకు తరలించిట్లు వివరించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME
BY THIS DEED I, THE UNDER SIGNED GOVERDHAN S/O. GANGAIAH, R/O. H.NO. 1-68/1, VILL:GUTHPALA, MDL: NEREDIGONDA, DIST. ADILABAD. TELANGANA 504323, HAVE CHANGED MY NAME TO GOVERDHAN KONDA S/O. GANGAIAH FOR ALL FUTURE PURPOSE.

PASSPORT MISSING
నేను ఇందూర్ నర్సయ్య తండ్రి: ఇందూర్ బక్కన్న ని॥ ఇ.నెం. 2-83, గ్రా॥కూచన్‌పల్లి, మం॥ సోన్ నా యొక్క పాస్‌పోర్ట్ నెం. P5061414 తేది: 21-01-2025 రోజున కూచన్‌పల్లి గ్రామము నుండి నిర్మల్‌కు బస్సులో ప్రయాణిస్తుండగా ఎక్కడో పడిపోయినది. దొరికినవారు సంప్రదించు సెల్ 9441013407

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

సదరం సర్టిఫికెట్ కోసం వచ్చి.. ప్రమాదానికి గురై..

- దివ్యాంగుడి కాళ్లపై నుంచి బస్సు..
- మంచిర్యాల బస్టాండ్‌లో ఘటన

గాయపడ్డ చెన్నూరి లక్ష్మణ్

మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి 10 : సదరం సర్టిఫికెట్ కోసం కలెక్టరేట్‌కు వచ్చి, తిరిగి వెళ్తున్న ఓ దివ్యాంగుడు మంచిర్యాల బస్టాండ్‌లో ప్రమాదానికి గురయ్యాడు. బస్సు ముందుటైరు కింద పడి రెండు కాళ్లు దెబ్బతిన్న ఈ ఘటన సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకున్నది. తెలిసిన వివరాల ప్రకారం.. కోటపల్లి మండలం జనగాం గ్రామానికి చెందిన చెన్నూరి లక్ష్మణ్ దివ్యాంగుడు (మూగ, చెవిటి). పెన్షన్ కోసం సదరం సర్టిఫికేట్ అవసరమవగా, మంచిర్యాల కలెక్టర్‌ను కలిసేందుకు తన బావ రామగిరి సమ్మయ్యతో కలిసి కలెక్టరేట్‌కు వచ్చాడు. పనిముగించుకున్న అనంతరం తన స్వగ్రామానికి వెళ్లేందుకు మంచిర్యాల బస్టాండుకు చేరుకున్నారు. మధ్యాహ్నం 2.15 గంటలకు చెన్నూర్ వెళ్లే పల్లె వెలుగు ప్రైవేటు హైర్ బస్సు (టీఎస్ 19ఏ 6336) సర్వీసు చెన్నూర్ ప్లాట్‌ఫాం వైపునకు వస్తున్నది. అక్కడే వేచి చూస్తున్న లక్ష్మణ్‌కు బస్సు వస్తున్న శబ్దం వినిపించలేదు. ఈ క్రమంలో ఎడమపక్క ఉన్న వ్యక్తిని గమనించని బస్సు డ్రైవర్ ఎండీ జిలానీ బస్సును ప్లాట్‌ఫాం మీద పెడుతున్న సమయంలో లక్ష్మణ్ ముందుటైరు కింద పడిపోయాడు. అతడి రెండు కాళ్ల పైనుంచి వెళ్లింది. తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే 108 అంబులెన్స్‌లో దవాఖానకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం వరంగల్ తీసుకెళ్లారు. కాగా, బస్సులో సీటు కోసం ప్రయాణికులు పెద్ద సంఖ్యలో పరుగెత్తుకు రావడంతో ప్రమాదవశాత్తు లక్ష్మణ్ కింద పడినట్లు ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. అయితే తాము నిరుపేదలమని, తమను ఆదుకోవాలని లక్ష్మణ్ బావ సమ్మయ్య, సోదరి విలపిస్తూ వేడుకున్నారు. కాగా, వారి ఫిర్యాదు మేరకు డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

వందశాతం ఫలితాలు సాధించాలి

విద్యార్థినికి పుస్తకాలు అందజేస్తున్న బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్

రెబ్బెన, ఫిబ్రవరి 10 : సింగరేణి పాఠశాల విద్యార్థులు కష్టపడి చదివి వందశాతం ఫలితాలు సాధించాలని బెల్లంపల్లి ఏరియా జీఎం ఎం శ్రీనివాస్ సూచించారు. బెల్లంపల్లి ఏరియా గోలేటిటౌన్‌షిప్‌లో గల సింగరేణి హైస్కూల్‌లో సోమవారం పదోతరగతి విద్యార్థులకు పూర్వ విద్యార్థులు అందించిన పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏరియా పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, సీనియర్ పీవో ప్రశాంత్, హెచ్ఎం రవితేజ, పీఈటీ భాస్కర్, పూర్వ విద్యార్థులు కోట సుధాకర్, పోటు శ్రీధర్‌రెడ్డి తదితరులున్నారు.

జిల్లాస్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్

మాట్లాడుతున్న మంచిర్యాల డీఈవో లలిత

నస్పూర్, ఫిబ్రవరి 10 : విద్యాశాఖ, ఫోరం ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఆధ్వర్యంలో సోమవారం మంచిర్యాల జిల్లా సైన్స్‌కేంద్రంలో జిల్లాస్థాయిలో పదోతరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. 18 మండలాల నుంచి మండలానికి ముగ్గురు చొప్పున 54 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో చరణ్ (ప్రథమ), అరవింద్‌గౌడ్ (ద్వితీయ), అనిల్ (తృతీయ) విజయం సాధించారు. వీరికి డీఈవో లలిత బహుమతులు అందించారు. జిల్లా స్థాయిలోప్రతిభ చూపిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో సత్తా చాటాలని ఆకాంక్షించారు. జిల్లా సైన్స్ అధికారి మధుబాబు, సెక్రోరియల్ అధికారి చౌదరి, ఎఫ్‌పీఎస్‌టీ మంచిర్యాల అధ్యక్షుడు శ్రీమూర్తి, ప్రధాన కార్యదర్శి కొట్టె రాజన్న, కోశాధికారి సదానందం, గైడ్ టీచర్లు పాల్గొన్నారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన

జన్నారం, ఫిబ్రవరి 10 : పోనకల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్థానిక పోలీస్టేషన్‌లో ఎస్ఐ రాజవర్ధన్ చట్టాలపై అవగాహన కల్పించడంతో పాటు, పోలీసులు నిర్వహించే విధులను వివరించారు. తహసీల్దార్, ఎంపీడీవో, మార్కెట్ యార్డు, ఫైర్ స్టేషన్‌లో అధికారులు వాటి నిర్వహణపై అవగహన కల్పించారు. డీటీ రామ్మోహన్, ఎంపీడీవో షరీఫ్, హెచ్ఎం రాజేశం, ఉపాధ్యాయులు కే శ్రీకాంత్, బీ వనిత పాల్గొన్నారు.

అడవులు, వన్యప్రాణుల రక్షణ బాధ్యత

చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ విజిలెన్స్ పీసీసీఎఫ్ ఏలూ సింగ్ మెరూ

కోటపల్లి, ఫిబ్రవరి 10 : అడవులు, వన్యప్రాణుల సంరక్షణను ప్రధాన భాద్యతగా తీసుకోవాలని చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ విజిలెన్స్ పీసీసీఎఫ్ ఏలూ సింగ్‌మోరూ సిబ్బందికి సూచించారు. కోటపల్లి మండలం పారుపల్లి గ్రామ సమీపంలో ఏర్పాటు చేయనున్న చెక్‌పోస్ట్‌ను సోవారం ఆయన పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. అడవుల సంరక్షణపై ప్రధాన దృష్టి పెట్టాలని, పొరుగు రాష్ట్రం నుంచి కలప రాకుండా పకడ్బందీగా వ్యవహరించాలన్నారు. వన్యప్రాణులను వేటాడినా, హాని తలపెట్టినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫీల్డ్ డైరెక్టర్ శాంతారాం, మంచిర్యాల ఎఫ్‌డీవో ఆశిష్ సింగ్, డివిజినల్ అటవీ అధికారి సరేశ్వర్, కోటపల్లి, చెన్నూర్, నీల్వాయి రేంజ్‌ల అధికారులు సదానందం, శివకుమార్, అప్పలకొండ, డిప్యూటీ రేంజ్ అధికారులు ప్రభాకర్, లావణ్య, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

పారుపల్లి వద్ద చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ విజిలెన్స్ పీసీసీఎఫ్ ఏలూ సింగ్ మోరూ

సైబర్ నేరాల కట్టడిపై ప్రత్యేక చర్యలు

రామగుండం సీపీ శ్రీనివాస్

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 10: సైబర్ నేరాల కట్టడిపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీఎస్‌సీఎస్‌బీ) ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు సీపీ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం రామగుండంలోని కమిషనరేట్ కార్యాలయంలో అన్ని పోలీస్‌స్టేషన్ల సైబర్ వారియర్లకు శిక్షణ ఇచ్చారు. సైబర్ నేరాల దర్యాప్తుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్‌సీఆర్‌పీ)లో నేరాన్ని నివేదించడం, అనుమానిత ఐడెంటిఫైయర్లను విశ్లేషించడం, సోషల్ మీడియా, ఆన్‌లైన్ ఆర్థిక మోసాలపై దర్యాప్తు వంటి వాటిపై సిబ్బందికి శిక్షణ, అవగాహన కల్పించినట్లు తెలిపారు. సైబర్ నేరానికి గురైన వెంటనే 1930 నంబర్‌కు ఫోన్ కాల్ చేస్తే 'సైబర్ వారియర్'లు ఫిర్యాదులను స్వీకరిస్తారని తెలిపారు. మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, ఇతర ఆన్‌లైన మోసాలు ఎక్కువగా జరుగుతున్నట్లు తెలిపారు. అరెస్టుల పేరుతో ఫోన్‌కాల్స్ వస్తే సంబంధిత పోలీస్ స్టేషన్లో వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. అనంతరం సైబర్ వారియర్లకు ప్రత్యేకంగా సెల్ ఫోన్, సిమ్‌కార్డ్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సైబర్ క్రైమ్ సిబ్బంది చిరంజీవి, నరేశ్, కోటేశ్, సైబర్ వారియర్లు పాల్గొన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న రామగుండం సీపీ శ్రీనివాస్

రైతులు ప్రతి రోజూ రోడ్డెక్కుతున్నరు

చెన్నూర్ రూరల్, ఫిబ్రవరి 10 : సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్ల విషయంలో రైతులు రోజూ రోడ్డుమీదికి వచ్చి దర్నాలు, రాస్తారోకలు చేస్తున్నారని చెన్నూర్ మాజీ ఎంపీపీ మంత్రి బాపు పేర్కొన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత రోజురోజుకూ పెరుగుతున్నదన్నారు. పట్టణంలోని తన నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అటు సీసీఐ అధికారులు, ఇటు ప్రైవేటు దళారులు కుమ్మక్కై రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ధాన్యానికి బోనస్ చెల్లిస్తామన్న రేవంత్ ఇప్పటి వరకు రైతులకు చెల్లించలేదని ఆరోపించారు. రుణ మాఫీ విషయంలో కూడా ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. జనవరి 26న రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పేర్లతో నాలుగు పథకాలను ప్రారంభించామని చెప్తున్న ప్రభుత్వం ఏ ఒక్క పథకం కూడా అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాస్థాయి అధికారులు చొరవ తీసుకొని, రైతులకు ఇబ్బందులు కలుగకుండా సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు.

'రేయిన్‌బో'లో క్రీడా దినోత్సవం

సీసీసీ నస్పూర్, ఫిబ్రవరి 10 : సీసీసీ నస్పూర్‌లోని శ్రీ రెయిన్‌బో పాఠశాల ఆధ్వర్యంలో స్థానిక ఎంఎం గార్డెన్‌లో సోమవారం క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల క్రీడాపోటీలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా నస్పూర్ ఎంఈవో దామోదర్, సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు మాట్లాడారు. విద్యార్థులు చిన్నతనం నుంచే చదువులతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ రజినీ, కరస్పాండెంట్స్ చెన్నూరి మానస, చెన్నూరి అమాన్‌ప్రసాద్ మాట్లాడారు. చిన్నారి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కోసం తమ పాఠశాలలో విద్యతో పాటు, క్రీడల్లో రాణించేందుకు కోచ్‌లతో శిక్షణ ఇప్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎస్ఐ రవికుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈవో దామోదర్, పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్

బీఆర్ఎస్ నాయకులపై కేసు

భీమారం, ఫిబ్రవరి 10 : బీఆర్ఎస్ పార్టీ భీమారం మండలాధ్యక్షుడు కలగూర రాజ్‌కుమార్తో పాటు, నాయకులు దాసరి మధునయ్య, దాసరి మణిదీపక్, కాత్రే బబ్లు, వడ్ల కొండ పవన్, డొంగ్రి రాజలింగు, ఆకుదారి రాజంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్వేత తెలిపారు. ఆమె తెలిసిన వివరాల ప్రకారం.. చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్‌తో పాటు, పీఏ రమణారావును కలగూర రాజ్‌కుమార్ కించపరిచేలా మాట్లాడడమే కాకుండా సామాజిక మాధ్యమాలోల పోస్టులు పెట్టారు. కోతుల బెడద, ఎస్టీపీపీలో యువతకు ఉద్యోగాలు ఇచ్చినట్లు అబద్ధాలు చెప్పుకొని పాలాభిషేకాలు చేసుకుంటున్నారని తప్పుడు ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ నాయకుడు చింతం సజన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

భార్యను వేధించిన భర్తపై..

బెజ్జూర్, ఫిబ్రవరి 10 : మండలంలోని కుకుడ గ్రామానికి చెందిన, ఆర్టీఐ ఆక్టివిస్ట్ కొట్రంగి రమేశ్‌పై భార్యను వేధించినందుకు సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. రమేశ్ తన భార్య సులోచనతో కలిసి శనివారం కాగజ్‌నగర్ ఫంక్షన్‌కు వెళ్లాడు. ఇంటికి వచ్చిన తరువాత భార్యను తిడుతూ ఇటుకతో దాడి చేశాడు. ఈ మేరకు ఆమె ఫిర్యాదు మేరకు రమేశ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

గుట్టుగా సట్టా, మట్కా

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 10 : కాగజ్‌నగర్ పట్టణంలో గుట్టు చప్పుడు కాకుండా సట్టా, మట్కా జోరుగా సాగుతున్నది. సులువుగా డబ్బు సంపాధించాలనే అత్యాశతో యువత సట్టా, మట్కాకు బానిసవుతున్నారు. ఎంతో మంది అప్పులపాలవుతుంటే కొందరు నిర్వాహకులు రూ.లక్షలు సంపాధిస్తున్నారు. సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించి, జూదరులను పట్టుకొని కేసులు నమోదు చేస్తున్నప్పటికీ జూదం పూర్తి స్థాయిలో నివారించలేకపోతున్నారు. ఇటీవలే టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టణంలో కొంతమంది జూదారులను పట్టుకున్నారు. జూదరులు అన్వేశ్, రాజేశ్‌కుమార్, ఫయాజ్ హుస్సేన్, వసీంను సోమవారం కాగజ్‌నగర్ తహసీల్దార్ కిరణ్‌కుమార్ ఎదుట బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూదం ఆడుతూ పట్టుబడితే రూ.2 లక్షల జరిమాన, రెండేళ్ల జైలు శిక్షకు అర్హులవుతారని స్పష్టం చేశారు.

కాగజ్‌నగర్ బస్టాండ్‌లో బంగారం చోరీ

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 10 : కాగజ్‌నగర్ ప్రయాణ ప్రాంగణంలో ఓ మహిళకు చెందిన మూడు తులాల బంగారు చంద్రహారం సోమవారం చోరీ అయింది. పట్టణ ఎస్ఐ సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. జైపూర్‌కు చెందిన శకుంతల ఈ నెల 7న కాగజ్‌నగర్ పట్టణంలోని తన చెల్లి ఇంటికి వచ్చింది. సోమవారం తిరుగు ప్రయాణంలో బస్సు కోసం ఎదురు చూస్తున్న క్రమంలో తన బ్యాగులో నుంచి వాటర్ బాటిల్ తీసి, తాగి, బ్యాగులో పెట్టి జిప్ వేయడం మర్చిపోయింది. బస్సు రావడంతో ఎక్కి కూర్చున్నది. బ్యాగును చూడగా జిప్ తీసి ఉండడాన్ని గమనించి, చూడగా అందులో చిన్న పర్సు ఒకటి కనిపించకుండా పోయింది. ఎంత వెతికినా కనబడకపోవడంతో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఇక్కడి ప్రయాణ ప్రాంగణంలో తరుచూ చోరీలు జరుగుతున్నా ఆ దిశగా ఆర్టీసీ అధికారులు, పట్టణ పోలీసులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపనలు వస్తున్నాయి. సీసీ కెమెరాలు కూడా లేవని, దీంతో చోరీలు అధికమయ్యాయని అంటున్నారు.

తుంగమడుగు గ్రామంలో చోరీ

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 10 : కాగజ్‌నగర్ మండలం తుంగమడుగు గ్రామానికి చెందిన ప్రకాశ్ ఇంట్లో ఆదివారం రాత్రి చోరి జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రకాశ్ తన బంధువుల ఇంటికి వెళ్లిన క్రమంలో సోమవారం ఇంటికి వచ్చి చూసేసరికి బీరువా తలుపులు తెరిచి ఉన్నాయి. చోరీ జరిగినట్లు గుర్తించాడు. గుర్తు తెలియని దుండగులు ఇంట్లో చొరబడి రూ.1.50 లక్షలు, రెండు తులాల బంగారు ఆభరణాలు దోచుకెళ్లారు. ఈ విషయమై ఈజ్‌గాం ఎస్ఐ మహేందర్‌ను సంప్రదించగా, పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని స్పష్టం చేశారు.

చోరీ కేసులో ఒకరి రిమాండ్

కౌటాల, ఫిబ్రవరి 10 : చోరీ కేసులో కౌటాల మండలం పార్డీ గ్రామానికి చెందిన దుర్గం నాగేంద్రను సోమవారం రిమాండ్ చేసినట్లు ఎస్ఐ మధుకార్ తెలిపారు. చాప్లె శ్యాంరావ్ ఈ నెల 7న వ్యవసాయ పనుల నిమిత్తం ఇంటికి తాళం వేసి, కుటుంబం మొత్తం చేనుకు వెళ్లారు. సాయంత్రం తిరిగి వచ్చేసరికి తాళం పగులగొట్టి ఉన్నది. అనుమానం వచ్చి ఇంట్లోకి వెళ్లి చూడగా, బీరువాలోని 2 తులాల బంగారు చైన్ కనబడలేదు. దీంతో 8వ తేదీన పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు విచారణ జరుపగా, అదే గ్రామానికి చెందిన నాగేంద్ర దొంగతనానికి పాల్పడినట్లు తేలింది. దీంతో అతడి వద్ద నుంచి చైను రికవరీ చేసి, శ్యాంరావ్‌కు అందజేశారు. నాగేంద్రపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ తెలిపారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

కన్నెపల్లి, ఫిబ్రవరి 10 : భీమిని మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు దాడులు చేశారు. 10 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని ముగ్గురిపై కేసు నమోదు చేశారు. దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ అక్బర్ హుస్సేన్, డీటీఎఫ్ సీఐ సమ్మయ్య, బెల్లంపల్లి ఎస్ఐ వెంకటేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి

జన్నారం, ఫిబ్రవరి 10 : హెచ్ఎంలు సమయపాలన పాటించాలని ఏసీఎంవో రాజమౌళి సూచించారు. మండల కేంద్రంలోని గిరిజన బాలుర అశ్రమ పాఠశాలలో సోమవారం స్కూల్ కాంప్లెక్ సమావేశం నిర్వహించారు. ప్రతీ విద్యార్థికి ఏపీఏఏఈర్ ఐడీ నంబర్ జరేట్ చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు రాజరాం నాయక్, బిక్కన, రూప్లానాయక్, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమ్మక్క మినీ జాతరకు ఏర్పాట్లు

మంచిర్యాలటౌన్, ఫిబ్రవరి 10 : మంచిర్యాల గోదావరి తీరంలో 12, 13, 14 తేదీల్లో నిర్వహించే సమ్మక్క, సారలమ్మ మినీ జాతరకు ఏర్పాట్లు చేస్తున్నారు. సోమవారం కార్పొరేషన్ కమిషనర్ తౌటం శివాజి పరిశీలించారు. ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఉదయ్‌కిరణ్, వైకుంఠం ఆధ్వర్యంలో ఓవర్‌బ్రిడ్జి నుంచి గోదావరి వరకు రోడ్డు శుభ్రం చేయడం, పిచ్చి మొక్కలు, మట్టికుప్పలు, చెత్తా చెదారం తొలగించారు. కార్పొరేషన్‌పరంగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

విజయ గణపతి ఆలయ వార్షికోత్సవం

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 10 : పట్టణంలోని వికాస్ నగర్‌లో సుబ్రమణ్య నాగేంద్ర సహిత శ్రీ విజయ గణపతిస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం సోమవారం వైభవంగా సాగింది. అర్చకుల ఆధ్వర్యంలో వివిధ రకాల పూజలు, కార్యక్రమాలు నిర్వహించారు. కాలనీ కమిటీ అధ్యక్షుడు మల్లెత్తుల గట్టయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి కర్నాల సత్యనారాయణ, ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు బొప్పరాతి మార్కండేయ, ఆర్థిక కార్యదర్శి పెద్దపల్లి అనిల్, సభ్యులు శ్రీరంగారావు, బాలరాజు, మాటేటి శ్రీనివాస్, నల్లపు అశోక్, కుడుదుల శ్రీనివాస్, లక్ష్మణ్, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

యూనియన్ బేంక్ ఆఫ్ ఇండియా | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | భారత ప్రభుత్వ రంగ సంస్థ | భారత సరకార్ కా ఉద్యమ్
అస్సెట్ రికవరీ శాఖ
#249/3RT, 1వ అంతస్తు, ఎస్.ఆర్.నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్-500038

ఇ-వేలం అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్,2002లోని రూల్ 8(6)కు నిబంధన చూడండి)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(ల)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర మరియు బయానా కూడా దిగువ తెలియజేయబడినవి.
రుణగ్రహీత(ల) పేరు మరియు చిరునామా: 1) మెసర్స్ ఓం ఇండస్ట్రీస్, సర్వే నెం.290, జి.పి.ఇం.నెం.1-335 (కొత్తది) 1-186/3(పాతది), ఇందారం గ్రామం మరియు జిపి. జైపూర్ మండలం, మంచిర్యాల జిల్లా-504216. 2) మెసర్స్ శ్రీ బాలాజి స్టీల్ ట్యూబ్ ఇండస్ట్రీస్, సర్వే నెం.290, జి.పి.ఇం.నెం.1-335 (కొత్తది) 1-186/3(పాతది), ఇందారం గ్రామం మరియు జిపి. జైపూర్ మండలం, మంచిర్యాల జిల్లా-504216.
పార్టనర్స్: 1. శ్రీ రామ చంద్రమౌలి తండ్రి శ్రీ అంబయ్య, ఇం.నెం.11-24-195 మరియు 11-24-196 (కొత్తది), శాంతి నగర్ కాలనీ, పోచమ్మ మైదాన్ సమీపాన, హన్మకొండ జిల్లా-506001. 2. శ్రీమతి రామ లత భర్త శ్రీ రామ చంద్రమౌలి, ఇం.నెం.11-24-195 మరియు 11-24-196 (కొత్తది), శాంతి నగర్ కాలనీ, పోచమ్మ మైదాన్ సమీపాన, హన్మకొండ జిల్లా-506001. 3. శ్రీ రామ గోపి క్రిష్ణ తండ్రి రామ చంద్రమౌలి, ఇం.నెం.11-24-195 మరియు 11-24-196 (కొత్తది), శాంతి నగర్ కాలనీ, పోచమ్మ మైదాన్ సమీపాన, హన్మకొండ జిల్లా-506001.
హామీదారు: మెసర్స్ శ్రీ బాలాజి స్టీల్ ట్యూబ్ ఇండస్ట్రీస్ శ్రీ రామ శ్రీధర్ రావు తండ్రి రామ చంద్రమౌలి, ఇం.నెం.11-24-195 మరియు 11-24-196 (కొత్తది), శాంతి నగర్ కాలనీ, పోచమ్మ మైదాన్ సమీపాన, హన్మకొండ జిల్లా-506001చే పొందబడిన రుణ సదుపాయాలకు హామీదారు.
విక్రయించబడుతున్న స్థిర సెక్యూర్డ్ ఆస్తి నుండి రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం: 31-12-2024 నాటికి రూ. 11,34,46,090.69 మరియు తదుపరి వడ్డీ, వ్యయాలు & ఖర్చులతో సహా.
విక్రయించబడుతున్న స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ
A. ఫ్యాక్టరీ భూమి మరియు భవనం: రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.2348/2009, తేది: 30.05.2009 ప్రకారం, మెసర్స్ ఓం ఇండస్ట్రీస్‌కు, ఇందారం గ్రామం మరియు జిపి, జైపూర్ మండలం, మంచిర్యాల జిల్లా వద్ద గల ఎస్.6.06 1/2 గుంటలు, 32.263 చ.అ. విస్తీర్ణం, జిపి ఇం.నెం.1-335 (కొత్తది), 1-186/3 (పాతది) కలిగిన, సర్వే నెం.290లో గల భూమి మరియు భవనం, సరిహద్దులు: తూర్పు: గడిపెల్లిరాయమల్లు వ్యవసాయ భూమి, పడమర: లక్ష్మీ మనోహర్ రావు మరియు అల్ల